క్లుప్తంగా

అభివృద్ధి పథంలో గ్రామాలు



పనులకు శంకుస్థాపన చేస్తున్న తిలక్

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సైలాడ పంచాయతీ దల్లరామచంద్రాపురంలో జలజీవన్‌మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ మంచినీటి కల్పన పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అన్ని గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, ఎంపీటీసీ పిన్నింటి సభ్యుడు జయరాం, నాయకులు శంబాన దాలయ్య, కొంచాడ తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

పలాస జీఆర్పీ స్టేషన్ తనిఖీ



జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బందితో మాట్లాడుతున్న లైన్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు

కాశీబుగ్గ: విశాఖపట్నం లైన్స్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకటరావు మంగళవారం పలాస జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. గంజాయి వంటి నిషేధిత పదార్థాల రవాణాపై నిఘా ఉంచాలని సూచించారు. వేసవి కాలం సందర్భంగా ట్రైన్ బీట్లు రెగ్యులర్ చేయాలని, ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లోకల్ పోలీస్ సిబ్బంది సహకారంతో సమాచారం సేకరించి నేరాలు అరికట్టాలని తెలిపారు. పలాస ఆర్పీఎఫ్ ఎస్ఐ షరీఫ్, హెచ్‌సీ కోదండరావు, నవీన్, అనిత, లోకనాథం, తేజ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

- డీపీవో రవికుమార్

నందిగాం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మంగళవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి, ఈఓపీఆర్డీ రాజారావు, జగనన్న సచివాలయ కన్వీనర్ జద్యాడ జయరాం పాల్గొన్నారు.

ఉత్సవాల్లో ఇబ్బంది లేకుండా చూడాలి



మాట్లాడుతున్న రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణంలో ఏప్రిల్ నెలలో జరగనున్న గ్రామ దేవత ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధికారులకు సూచించారు. అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వాహణ, శానిటేషన్ పనులపై సమీక్షించారు. ఏఈల పనితీరుని అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలు జరిగే రోజుల్లో నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం పంచాయతీ పరిధిలో వేణుగోపాల కాలనీ రెండో లైన్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి స్థానిక వైఎస్సార్‌సీపీ నేత నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్ మంగళవారం భూమి పూజ చేశారు. వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీటీసీ దుక్క నీలాద్రిరెడ్డి, వార్డు సభ్యురాలు ఉప్పాడ నాగమ్మ, దువ్వు పురుషోత్తమ్ పాల్గొన్నారు.

వేతనదారులకు రూ.250 గిట్టుబాటు కావాలి

మందస: ఉపాధి హామీ పథకం వేతనదారులకు సరాసరి వేతనం 250 గిటుబాటయ్యేలా చూడాలని ఏపీడీ అమ్మినాయుడు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు అన్నారు. ఉపాధి సిబ్బందితో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. వేసవి నేపథ్యంలో పనులు జరిగేచోట సదుపాయాలు కల్పించాలన్నారు. ఏపీవో బి.వి.హరికృష్ణ పాల్గొన్నారు.

'హెల్మెట్ ధరించాల్సిందే'

టెక్కలి రూరల్: జాతీయ రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిందేనని టెక్కలి సీఐ చంద్రమౌళి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జగతి మెట్ట సమీపంలోని జాతీయ రహదారిపై ఎస్ఐ ఎల్.రామకృష్ణతో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా బండి నడుపుతున్న 30 మందిని ఆపి కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకపోవడం వల్ల చాలా మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అనంతరం వారంతా ఇళ్లకు వెళ్లి హెల్మెట్లు తీసుకువచ్చాకే బళ్లను అప్పగించారు. మొదటిసారి కావడంతో వాహనాలు విడిచిపెట్టామని, మరోసారి దొరికితే కేసు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

'ఆసరా'తో ఆర్థిక భరోసా



వజ్రపుకొత్తూరు: లింగాలపాడులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

మందస: వైఎస్సార్ ఆసరా పథకంతో మహిళలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గొడబ ప్రసాదరావు అన్నారు. మండలంలోని పలు పంచాయతీల్లో వైఎస్సార్ ఆసరా సంబరాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంశక్తి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తోందన్నారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్ధిగాం, మఖరజోల, సొండిపూడి పంచాయతీల్లో కూడా ఆసరా సంబరాలను జరిపారు. మూలిపాడు, కొత్తపల్లి సర్పంచ్‌లు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుసిరి వెంకటరావు, సేనాపతి దివ్య, గున్న రమణ, ఎంపీటీసీ సభ్యుడు వాయలపల్లి మాధవరావు, మండల కోఆప్షన్ సభ్యుడు యవ్వారి నాగేశ్వరరావు, వీవోఏ చంద్రకళ, సీఎఫ్ బొంగి లక్ష్మి, నాయకులు బొంగి మల్లేశ్వరరావు, బడ్డి రుక్మాంగ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వజ్రపుకొత్తూరు: పాతటెక్కలి పంచాయతీ లింగాలపాడులో ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి ఆధ్వర్యంలో ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంశక్తి సంఘాల మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలోని 303 క్లస్టర్లలో 1638 సంఘాల్లోని డ్వాక్రా మహిళలకు మూడో విడత ఆసరా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. వెలుగు సీసీ ధనలక్ష్మి, సర్పంచ్ జె.శశిభూషణరావు, సీఎఫ్ దాసరి యమున పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: బెండి పంచాయతీలో ఆసర సంబరాలను నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులను విడుదల చేస్తుండడంతో మహిళలు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. సర్పంచ్ హనుమంతు అనురాధ, ఏపీఎం కె.జాంభవతి, వైస్ ఎంపీపీ తమ్మినేని శ్రావణి పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ఆసరా పథకంతో మహిళలకు ఆర్థిక భరోసా కలిగిందని జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు అన్నారు. డ్వాక్రా మహిళల తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కొత్తపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు చెక్కును అందించారు. చిన్న హరిశ్చంద్రపురం, తిలారు గ్రామాల్లో ఆసరా సంబరాలు ఏపీఎం కెల్లి రాము ఆధ్వర్యంలో జరిగాయి. సర్పంచ్‌లు గురువెల్లి కేశవరావు, బొమ్మాళి హిందు, కవిటి అమ్ములమ్మ, ఎంపీటీసీ సభ్యులు పంకు లక్ష్మి, బగాది దివాకర్, పి.సత్యం, సీసీలు బిర్లంగి రామకృష్ణ, ఆదినారాయణ, సీఎఫ్‌లు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని సూదికొండ సచివాలయం పరిధిలో ఉన్న 700 మంది మహిళల ఖాతాలకు 2.73 కోట్ల రూపాయలు జమైనట్టు అధికారులు వెల్లడించారు. గ్రామంలో ఆసరా సంబరాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శిష్టు బృందావతి, బడగల సుజాత, అంబటి మాధురి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్, వార్డు ఇన్‌చార్జిలు శిష్టు గోపి, బడగల బళ్లయ్యానాయుడు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళా సంక్షేమం సాధ్యమని కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. దల్లరామచంద్రాపురంలో ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

వజ్రపుకొత్తూరు రూరల్: వంకులూరులో ఆసరా సంబరాలు జరిగాయి. మహిళలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ లింగాల సంధ్యా, సీఎఫ్ మద్దు సావిత్రి, మహిళ అధ్యక్షురాలు లండ రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకుడు జోగి అప్పారావు, వైఎస్సార్‌సీపీ మహిళ కన్వీనర్ జోగి శ్రీదేవి పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: స్వయంశక్తి సంఘాలకు చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

సాధికారతకు ఆసరా

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: మహిళా సాధికారతతోనే దేశ పురోగతి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2019 ఏప్రిల్ 11 నాటికి స్వయం సహాయక సంఘాల్లో అక్క చెల్లెమ్మలకు బ్యాంకుల్లో ఉన్న రుణాలను నాలుగు విడతల్లో తాము నేరుగా చెల్లిస్తామని మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాటను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు.

వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని సహాయక సంఘాల్లో మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం తోడ్పడుతోందన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ సందర్భంగా స్వయంశక్తి సంఘాలకు రూ. 6.46 కోట్ల విలువైన చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వైఎస్సార్‌క్రాంతి పథం ఏపీఎం సనపల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, మున్సిపాల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీ దివ్య, లాభాల స్వర్ణమణి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, నాయకుడు చాట్ల తులసీదాస్‌రెడ్డి పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో మహిళలకు ఆసరా చెక్కును అందజేస్తున్న వెంకటరమణారావు



మందస: మూలిపాడులో మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు



కాశీబుగ్గ: సూదికొండలో ఆసరా సంబరాల్లో పాల్గొన్న మహిళలు



నందిగాం: ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు రూరల్: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

పారిశుద్ధ్యం క్షీణించకుండా చూడండి



గుడ్‌మార్నింగ్ పలాస కార్యక్రమంలో మంత్రి అప్పలరాజు తదితరులు

- గుడ్‌మార్నింగ్ పలాసలో మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: పారిశుద్ధ్యం క్షీణించకుండా చూడాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అధికారులను ఆదేశించారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో గుడ్‌మార్నింగ్ పలాస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకు వార్డులోకి చేరుకున్న మంత్రి పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఈ వార్డు వ్యాపార సముదాయాలతో నిరంతరం రద్దీగా ఉండడం, ప్రధాన రహదారైన మూడు రోడ్ల కూడలి నుంచి పలాస ఇందిరా చౌక్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరగడంతో పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై మున్సిపల్ కమిషనర్, పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడారు. పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహించిన సిబ్బందిని హెచ్చరించారు. వ్యాపారస్తులతో మాట్లాడుతూ.. చెత్తను కాల్వలు, రోడ్డుపై వేయరాదని సూచించారు. అందరూ సహకరిస్తే పారిశుద్ధ్య సమస్యలు తలెత్తవన్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తవుతాయని.. అంతవరకూ వర్తకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజగోపాలతో మంత్రి మాట్లాడుతూ ఇకపై పారిశుద్ధ్యానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు రాకూడదన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులో విధిగా తనిఖీలు చేపట్టాలని, రోడ్లు, కూడళ్లలో చెత్తకుప్పలు లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి, మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్, సీఐ శ్రీనివాసరావు, స్థానిక కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, మున్సిపల్ విప్ శంకర్‌పండా, నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్ బడగల బల్లయ్య, యువజన నాయకుడు హరిప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డ్ ఇన్‌చార్జిలు పోతనపల్లి హరిప్రసాద్, బళ్ల శ్రీనివాస్, గూన మన్మథరావు, అంబటి ఆనందరావు పాల్గొన్నారు. 14వవార్డు మాజీ కౌన్సిలర్, టీడీపీ పట్టణ సీనియర్ నాయకుడు మల్లా కృష్ణారావు పాల్గొని జంటపట్టణాల విస్తరణ పనులను అభినందించారు.

ఎమ్మెల్సీ 'నర్తు'కు అభినందనలు



ఎమ్మెల్సీ రామారావును సత్కరిస్తున్న దృశ్యం

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో యాదవ సామాజికవర్గం ఖ్యాతిని ఇనుమడించేలా నర్తు రామారావుకు ఎమ్మెల్సీ పదవి రావడం శుభపరిణామమని మందస ఎంపీపీ డొక్కరి దానయ్య అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పాలిన శ్రీనివాస్‌తో కలిసి పలాస నియోజకవర్గ నాయకులు నర్తు రామారావు, చామంతి దంపతులను ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించి పూలమాలలువేసి అభినందలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాస్, శేషగిరి తదితరులున్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు ఆహ్వానం

సోంపేట పట్టణంలోని కోదండ రామాలయంలో నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఎమ్మెల్సీ నర్తు రామారావును ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఆహ్వాన పత్రం అందజేశారు.

దాతకు సత్కారం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ లయన్ పల్లేటి రాజారావు దంపతులను వనిత లయన్స్ సభ్యులు మంగళవారం సత్కరించారు. లయన్స్‌క్లబ్‌కు రూ.80 వేలు రాజారావు అందజేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో ఎల్‌సీఎఫ్ కో-ఆర్డినేటర్ టి.ఎస్.గుప్తా, సభ్యులు డి.దేవభూషణరావు, పలాస లయన్స్ క్లబ్ ఆఫ్ కాజ్యూలాండ్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లా జయశ్రీ, టి.శ్వేతాకుమారి పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదల సంక్షేమం



మహిళలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్


- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- పాలతలగాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సంతబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే పేదల సంక్షేమం, అర్థికాభివద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. పాలతలగాం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమం పథకాలు, మూడున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాసంక్షేమం కోసం పాటు పడుతున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డే మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా అందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం ఆర్.హెచ్.పురం గ్రామంలో జగనన్న రైతురథం పథకంలో మంజూరైన ట్రాక్టర్‌ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. కార్యక్రమంలో టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, ఎంపీడీవో ఉమాసుందరి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నక్క చింతామణి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ నక్కట్ల అప్పన్న, ఎంపీటీసీ సభ్యురాలు ఎ.అరుణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫేర్‌వెల్

సోంపేట: బేసి రామచంద్రాపురం జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ మనస్తత్వ శాస్త్ర నిపుణుడు రాంబుడ్డి గణపతి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నేర్చుకోవాలన్న తపన ఉండాలన్నారు. పిల్లలకు పరీక్ష సామగ్రిని అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉమామహాపాత్రో, ప్రశాంత్‌కుమార్ మహంతి, జామి సాయిరాజు, స్థానిక నాయకుడు బుద్దాన శ్రీక్రిష్ణ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: డోకులపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ సభ్యురాలు కె.భాగ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వరలక్ష్మి, పాఠశాల కమిటీ చెర్మన్ ఆర్.పూర్ణచంద్ర పాల్గొన్నారు.



వజ్రపుకొత్తూరు రూరల్: డ్యాన్స్‌తో అలరిస్తున్న బాలికలు

పలాస: బ్రాహ్మణతర్లా జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు కొర్ల వైకంఠరావు మాట్లాడుతూ.. పరీక్షలు బాగారాయాలని ఆకాంక్షించారు.

సంక్షిప్తంగా..

నేడు మండల సమావేశం

కోటబొమ్మాళి: మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం ఉదయం పదిన్నర గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరు కావాలన్నారు.

కోతుల నుంచి కాపాడాలని కలెక్టర్‌కు లేఖ

కంచిలి: జె.భైరిపురం గ్రామాన్ని కోతుల నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు స్థానిక గన్ని పద్మనాభం రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ ద్వారా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్‌కు మంగళవారం లేఖ రాశారు. గ్రామంలో చాలా ఏళ్లుగా అధిక సంఖ్యలో కోతులు ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఒక్కోసారి మనుషులపై దాడి చేసి గాయపరుస్తున్నట్టు పేర్కొన్నారు. కోతుల కారణంగా 200 ఎకరాల్లో పంటలు సాగుచేయకుండా బీడుగా విడిచిపెట్టేసినట్టు చెప్పారు.

వసంతనవరాత్రి ఉత్సవాలు

కవిటి: డొంకపుట్టుగలోని సీతారామాలయంలో ఈ నెల 22వతేదీ నుంచి వసంతనవరాత్రి ఉత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. ఏటా ఉగాది పర్వదినం నుంచి నవమి వరకు తొమ్మిది రోజుల పాటు ప్రముఖదేవీ ఉపాసకులు పెంట శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రోజుకో దంపతుల జంట ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా దుర్వాసులు దంపతులచే హరికథాగానం చేసిన భాగవతారిణి శిఖామణి బృందానికి మంగళవారం దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కోటబొమ్మాళి: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి (ఇంగ్లిష్ మీడియం)లో, ఇంటర్ బైపీసీ గ్రూపు (ఇంగ్లిష్ మీడియం) ప్రథమ సంవత్సరంలో చేరేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పి.వెంకటరత్నం తెలిపారు. ఏప్రిల్ 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉపాధ్యాయుడుకి సత్కారం

సోంపేట: సోంపేటకు చెందిన ఉపాధ్యాయుడు నగిరి మోహన్‌రావుకు గౌరవ డాక్టరేట్ వచ్చింది. దీంతో అతన్ని స్థానిక ఏపీటీఎఫ్ నాయకులు దుశ్శాలువతో మంగళవారం సత్కరించి గౌరవించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గార రాజేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎస్.చాణక్య, సోంపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.గోవిందరావు, జి.తిరుపతిరావు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మందస: కార్మికులు, కర్షకుల హక్కుల సాధనకు ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రైతు సంఘం, సీఐటీయూ నాయకులు చెప్పారు. కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను మందసలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా సమస్యలను మరింత జటిలం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.దిలీప్‌కుమార్, ఎం.ధర్మారావు, ఎస్.వల్లభ, ఎ.కృష్ణ ఉన్నారు.

శ్మశాన వాటిక నిర్మాణానికి స్థల పరిశీలన

కోటబొమ్మాళి: శ్రీజగన్నాథపురం, దుప్పిలపాడు, జియ్యన్నపేట, నారాయణవలస గ్రామాల్లో ప్రభుత్వం కొత్తగా నిర్మించనున్న శ్మశాన వాటికల కోసం టెక్కలి సబ్ కలెక్టర్ బి.రాహుల్‌కుమార్‌రెడ్డి మంగళవారం స్థల పరిశీలన చేశారు. ఒక్కో గ్రామానికి 50 సెంట్ల విస్తీర్ణంలో శ్మశాన వాటికలు నిర్మించేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శివరామకృష్ణ, వీఆర్‌ఓలు కూర్మారావు, లతీష్‌కుమార్ పాల్గొన్నారు.

జీడిపుట్టుగలో నేత్ర వైద్యపరీక్షలు

సోంపేట: జీడిపుట్టుగలో హెల్పేజ్ ఇండియా సౌజన్యంతో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 40 మందికి కంటి పరీక్షలు చేశారు. పది మందికి కళ్లద్దాలకు రిఫర్ చేశారు. నేత్ర వైద్యసహాయకుడు వి.కిరణ్, ఆస్పత్రి సిబ్బంది, స్థానిక నేతలు బుద్దాన శ్రీకృష్ణ, హైమావతి పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

మందస: ఏకోపాధ్యాయ పాఠశాలల్లో బహుళ తరగతి బోధన నిర్వహిస్తున్నట్టు మండల విద్యాశాఖాధికారి ఎం.లక్ష్మణరావు చెప్పారు. మండలంలోని గిరిజన ప్రాంతాలైన బొగాబంద, కొంకడాపుట్టి, బసవసాయి, కుల్లోగాం పాఠశాలలను మంగళవారం సందర్శించారు. ప్రభుత్వం మంజూరు చేసిన శానిటరీ వస్తువులు, క్లీనర్స్ ఎలా వినియోగించాలో వివరించారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి

కంచిలి: మఠంసరియాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కృషిచేస్తామని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. పీహెచ్‌సీ ఆవరణలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం వైద్యాధికారిణి డాక్టర్ బమ్మిడి హర్షిత అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఇందులో కొన్ని ముఖ్యమైన తీర్మానాలు చేశారు. డీఎంహెచ్‌వో అనుమతి తీసుకుని శిథిలావస్థలో ఉన్న పాత భవనాలు కూల్చివేయడం, ముఖద్వారం ఆధునీకరించేందుకు తీర్మానించారు. తహసీల్దార్ ఎస్.హైమావతి, ఆర్‌బీకే అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో, స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: అంపురం గ్రామానికి చెందిన మల్లార్పు అప్పారావు (58) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులను మండలాధ్యక్షుడు పైల దేవదాస్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.

అన్నపూర్ణమ్మ ఉత్సవాలకు అంకురార్పణ

మందస: మందస గ్రామదేవత అన్నపూర్ణమ్మతల్లి ఉత్సవాలకు మంగళవారం అంకురార్పణ జరిగింది. ఐదేళ్లకొకసారి ఈ ఉత్సవాలను రాజుల హయాంలో జరిగే మాదిరిగానే నిర్వహిస్తుంటారు. దేవతామూర్తులు, అంజలిరథం ఏర్పాటు కోసం అమ్మవారి చెట్టుగా వేపచెట్టును నిర్ధారించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది భారీఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు తెలిపారు.